# "ఆకళ్లు"

●

( ఆయపిళ్ళ సత్తిబాబు )

●

రాత్రి ఆవరించుకొస్తూన్న కొద్దీ - వొంట్లోంచి నిషాదం బయటకొస్తూవుంది పుల్లయ్యకు. ప్రొద్దున తీసుకున్న గంజినీళ్లు వొంట్లోంచి ఎంత చమటయి పోయిందో! పొద్దుదూరింది మొదలు - అస్తమానం ఆయేవరకూ ఎండంతా అతడిమీదనె వుందామరి! ఈ లోపుగా దపదపాలుగా ఎన్నిమార్లు 'ఖానీళ్ళు తాగాల్సిన పొట్ట - నేడు చిన్న పోట్లు కూడ ఆరంభించింది. 'ఆకళ్లా' - ఆకలి నొప్పులు ఎప్పుడూ బీదోళ్ళదే. ఉన్నది తినలేక-తిన్నది అరిగించుకోలేక బాధపడేది గొప్పోళ్ళదీను మల్లయ్య మనసులో వూహాలు ఎన్నెన్నో విధాలుగా దొర్లుతూ వున్నా - కళ్ళుమట్టుకు వచ్చిపొయ్యే జనం పయిని నిదానించేవున్నయి. చెవులు రెండూ, వారిపాదాల చప్పుళ్ళని దీక్షగా వింటోనేవున్నయ్ "రిక్షా" అన్న నలుపు చెవుల్లో సోకగానె గుభిల్లునలేచాడు మల్లయ్య "చిత్తం" అన్న సమాధానం మొదటనే అందించాడు. అదే అతడితండ్రి చనిపోతూ జపింప చేసిన మంత్రం. అదే అతడికి అప్పచెప్పిన విద్య. ఆస్తీపాస్తీ కూడాను.

"కేరానీ రోడ్డెరగవుట్రా" ఆ యెదట నుంచున్నమనిషి ప్రశ్నించాడు.

"చిత్తం"

"26 నెంబరు బంగళా"

"చిత్తం"

అతడు 'రిక్షా' అవరోహించిన తరువాత మల్లయ్య నడుం బిగించి పదిలంగా రిక్షాను పైకెత్తాడు.

"బాబూ చీకటి బాగా పడింది. పదకొండు గంటలు దాటింది"—

"ఆఁ-"

"మూడుమైళ్ళకుపైగా వుంటుంది.

"అవున్రా"

"మైలుకు రొండయినాగాని దయచేయిస్తే."

"తొరగా మట్టుకు పోనియ్‌రా"—

మల్లయ్యమాట ఆపాళంగా ఖాయమయినట్టేగా—

"చిత్తం మూడె అంజీలు" అన్న సమాధానమిచ్చి మల్లయ్య - లాగయ్యటం ఆరంభించాడు. ఆంతవరకూ ఆ శరీరంలోవున్న బడలికా - ఆపేగుల్లో నొప్పులు ఎక్కడకు పొయ్యాయో! అలాముంజేతి గంట గణగణా వాయిస్తో - పేరుపేర్లన మనుష్యుల్ని మసలుకోమని బ్రతిమిలాడుతోనె వున్నాడు.

అతడి నీరసించి పిక్కల్లో ఆబలం ఎక్కణ్ణుంచి వచ్చిందో అలా సవారీ కుఱ్ఱంలా దౌడు తీస్తోనేవున్నాడు.

అయూలటికి తనకేమీ లేదనే అనుకున్నాడు. ఆనాటికి పస్తని చీకటిబడగానే నిర్ణయించుకున్నాడు. అనుకోనట్లుగ ఆర్రూపాయిలు! భగవంతుడున్నాడు లేకపోతే పుట్టినోణ్ణి సంపేస్తాడా' అన్న వేదాంతానికి వచ్చేసరికి మల్లయ్య మనసు కొంత చల్లబడింది. అతడి తక్కిన అవయవాల్లాగె మనసు కూడ పరుగులు పెడుతూవుంది.

ఆర్రూపాయల్లోను - రెండు తన కాయాంటికి 'చుక్క'కుపోగా మేత, మరి తను ఒకజంతువేగా! రెండు రూకలు తనని కాచుకూర్చున్న కాబూలా డొడ్డి - తక్కిన రొండూ తన బాల బిచ్చాలకి!—మనసులో తనకు కలగబోయే దాన్ని కలలు కంటూండగానే అనుకున్నచోటికి వచ్చిచేరుకున్నాడు. 'రిక్షా'దిగి అందులో ఆసామీ ఆచీకట్లో బంగళాదరికి వెళ్ళటమూ గమనించాడు.

ఆ బంగళా తనెరిగున్నదే మహాగొప్ప లక్షాధికారిది. ఎన్ని దఫాలుగానో ఆయింటమ్మనే తన భుజాలపైన - చెప్పనన్ని వీధులూ తిప్పి చూపించాడు. ఆయమ్మే తన కెన్నోమార్లు కూడెట్టింది. మాపిటికికూడా కనికరించికూడు కలిగించిందా—ప్రాణం సాలొచ్చినట్టే! - కూడుకు బడ్డ సొమ్ము 'కైపు'కే ఏసుకోవచ్చు.

మల్లయ్య తన కందేదియేదో ముందుగానే మననం చేసుకుంటూండగానె - "ఎవరోయ్ - ఆ దర్వాజా కాడ" అన్న కంఠస్వరం వినిపించింది.

"చిత్తం! రిక్షావోణ్ణి! - బాబుగోరు బండి దిగినారుగదా - అంటూండగానే బయటకొచ్చాడు బంగళా బంట్రోతు బలారయ్య.

"ఏటోయి - బండంటావు, బాబుగోరంటావు. ఇల్లంతా బందు చేసుకుని - ఎన్నాళ్ళయిందనుకున్నావు బాబూగోరు కమానయి!- చల్లగాలికి పరాయిదేశం - పిల్లాపిటికల్తోకూడి పయినమయిండే అన్నాడు బలారయ్య.

మల్లయ్యకళ్ళల్లో గిర్రున చీకట్లు తిరిగితే నించుండపాళం కిందకొరిగినాడు. మల్లయ్య పడ్డదగాకి బలారయ్య ఏడవలేక బలబలా నవ్వాడు...


సి. జి. ఆర్.
రింగ్‌వరమ్
ఆయింటుమెంట్
సుప్రసిద్ధ పైపూత ఔషధం

—

ఒక్కపూటతోనే గుణం కనిపిస్తుంది.

తామరున్నచోట రాత్రిపూట బాగా మర్దించి ఉదయాన్నే సబ్బుతో కాని షీకాయి పొడితో గాని కడగవలెను. వెల సీసా 1-కి 0-8-0.

—

స్టాకిస్టులు: ఏ. స్వర్ణ & కో.,
313, మింట్‌స్ట్రీట్, జీ. టి., మద్రాసు.



యువ ప్రచురణాలు
ఒక్కొక్కటి పన్నెండణాలు

| | |
|---|---|
| పాపం! | 'చలం' |
| బ్రాహ్మణీకం | 'చలం' |
| మారుపేర్లు | కుటుంబరావు |
| బడదీదీ | శరత్ బాబు |
| తోకచుక్క | 'చక్రపాణి' |
| పాతమంగలి | 'చక్రపాణి' |

ఈ ప్రచురణలతో మా పాఠకులకు
ఉగాది శుభ స్వాగతాలు

యువ బుక్ డిపో
43 ఆచారప్పన్ స్ట్రీటు మద్రాసు & తెనాలి